విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    బుధవారం 21 ఆగస్టు 2024    పేజీలు : 4 వేల : 2.00


## రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి...



**మన వార్త** రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి...రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలనుకున్న చోట కేటీఆర్ తండ్రి విగ్రహం పెట్టాలనుకుంటున్నారా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా తాజాగా సోమాజీగూడలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, వి.హనుమంతరావు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేష్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు కూడ రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే తొలగిస్తామని కొందరూ సన్నాసులు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మీకు చేతనైతే ఆ విగ్రహాన్ని టచ్ చేయండి.. అంతు చూస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్న మీరు.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పదేళ్లలో ఏనాడు విగ్రహం పెట్టాలనే ఆలోచన రాని వాళ్లకు ఇవాళ ప్రశ్నించే నైతికత లేదన్నారు. వచ్చే డిసెంబర్ 09 లోపు తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని కీలక ప్రకటన చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసిన తరువాత ఏ రోజు తొలగిస్తారో చెబితే తాము కూడా వస్తామని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టుకోకముందే ఏమవుతుందో చూపిస్తామని హెచ్చరించారు.


## ఉక్రెయిన్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తతలు...



ఉక్రెయిన్ బోర్డర్‌లో బెలారస్ సైన్యం మోహరింపు

**మన వార్త** ఉక్రెయిన్ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తతలు రాజుకుంటున్నాయి. బెలారస్ సరిహద్దు వెంబడి 1.2 లక్షల మంది సైని కులను కీవ్ మోహరించింది. దీనికి ప్రతిగా బెలారస్ కూడా తమ బలగాలను ఉక్రెయిన్ సరిహద్దులకు తరలిస్తోంది.మూడోవంతు సైన్యాన్ని మోహరించామని బెలారస్ అధ్యక్షుడు అలగ్జాండర్ లుకషింకో ఆదివారం నాడు తెలిపారు. వ్లాదిమిర్ పుతిన్ ను బలమైన మిత్రుడుగా అభివర్ణించిన లుకషెంకో.. ఉక్రెయిన్ చొరబాటు నేపథ్యానికి వ్యతిరేకంగా మాట్లాడారు. ఆగస్టు 6న వేలాది కీవ్ సైనికులు రష్యా పశ్చిమ సరిహద్దును ధ్వంసం చేశారని చెప్పారు. అయినా ఇది పుతిన్ సైనికాధి కారులకు ఇబ్బంది కాబోదని, కీవ్ దూకుడు విధానానికి దీటుగా మేము మా బలగాల్ని అటువైపు మోహరించామని రష్యా వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో లుకషెంకో తెలిపారు. కాగా, దీనిపై సరిహద్దులో ఆర్మీ ప్రతినిధి ఆండ్రీ డెమంకో మాట్లాడుతూ, "బెలారస్ సరిహద్దులో పరిస్థితి మారలేదు. లుకషెంకో వాక్చా తుర్యం కూడా మారలేదు. ఉగ్రవాద దేశాన్ని సంతోషపెట్టడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి మా సరిహద్దువైపు కొత్తగా బెలారస్ సైన్యం కానీ యుద్ధ పరికరాల మోహరింపు కానీ మాకైతే కనిపించలేదు" అని చెప్పారు.

## ముగిసిన అమర్నాథ్ యాత్ర..



**మన వార్త** అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య గత 52 రోజులుగా సాగిన అమర్‌నాథ్ యాత్ర సోమవారం శ్రావణ పూర్ణిమతో ముగిసింది.ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, ఉగ్రదాడుల్ని సైతం లెక్కచేయకుండా అయిదు లక్షల మంది భక్తులు మంచు లింగాన్ని దర్శించుకున్నారు. ఈ ఏడాది జూన్ 29న యాత్ర మొదలైంది. రెండు మాసాలు మాత్రమే దర్శనమిచ్చే మంచు లింగాన్ని సాక్షాత్తు కైలాస నాథుడు పరమేశ్వరుడిగా భక్తులు భావిస్తారు.

## ఆందోళన పెంచుతున్న మంకీపాక్స్...

### గాంధీ హాస్పిటల్స్‌లో ప్రత్యేక వార్డులు...



**మన వార్త** ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో ఆందోళన పెంచుతున్న మంకీపాక్స్ వ్యాప్తి మరింత వేగవంతమైంది. ఆఫ్రికా దేశాల్లో విజృంభిస్తున్న ఈ వైరస్ ఇప్పుడు ఆసియాలో కూడా అడుగుపెట్టింది.మన పొరుగు దేశం పాకిస్తాన్‌లోనే కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం మంకీపాక్స్‌పై అప్రమత్తమైంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసింది. ఇదే సమయంలో పాకిస్తాన్, బంగ్లదేశ్ సరిహద్దుల్లోని ఎయిర్ పోర్టులు, ఇతరత్రా మార్గాల్లో ప్రయాణికుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్రాలకు కేంద్ర వైద్యారోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆసుపత్రులైన ఢిల్లీలోని రాంమనోహర్ లోహియా హాస్పిటల్, సఫ్దర్ జంగ్ హాస్పిటల్, లేడి హార్డింగ్ హాస్పిటల్స్‌లో క్వారంటైన్‌కు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎవరికైనా మంకీపాక్స్ లక్షణాలు కనిపించినా, ఎంపాక్స్ సోకినట్లు కనిపించినా వారిని ఇక్కడికి తరలించి చికిత్స అందించనున్నారు. కేంద్రం చూచనల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కూడా అలర్ట్ అయింది. రాష్ట్రంలో మంకీపాక్స్ ప్రస్తుత పరిస్థితి, అప్రమత్తత ముందు జాగ్రత్త చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులతో సమీక్షించారు. తెలంగాణలో ఇప్పటివరకూ మంకీపాక్స్ కేసులు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు. గాంధీ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్స్ లో ప్రత్యేక వార్డులు అందుబాటులో ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంకీపాక్స్ నివారణకు, చికిత్సకు కావాల్సిన చర్యలు చేపట్టాలని.. ఎంపాక్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు.గాంధీ ఆస్పత్రిలో ప్రత్యేక వార్డు..మంకీ పాక్స్ కేసులు నమోదైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు సూచించారు. గాంధీ ఆస్పత్రిలో ప్రత్యేక క్వారంటైన్ వార్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒంటిపై దద్దుర్లు ఉంటే అనుమానించాలని, ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఎయిర్ పోర్టులోనే అనుమానితులను గుర్తించి క్వారంటైన్‌కు తరలించాలని సూచించారు. వైరస్ లేదని నిర్ధారణ అయ్యాకే ఇళ్లకు పంపించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మంకీపాక్స్ నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలంటూ ఆయన అధికారులను ఆదేశించారు.

## ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి...

- బిబిబినగర మేయర్ గుండు సుధారాణి...
- 26ఆగస్టు 2020 వరకు ఎల్ ఆర్ ఎస్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికే వర్తిస్తుంది...
- జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు...
- క్షేత్రస్థాయి పరిశీలనకు 12 ప్రత్యేక బృందాలు...
- టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం...



వరంగల్ **మన వార్త** ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి కోరారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26ఆగస్టు 2020 తేదీ లోగా రిజిస్టర్ అయి ఎల్ఆర్ఎస్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికే ఈ పథకం వర్తిస్తుందని, కట్ ఆఫ్ డేట్ 26ఆగస్టు 2020 తర్వాత అనధికార లేఅవుట్ లకు, ప్లాట్ లకు ప్రభుత్వ ఉత్తర్వులలో ఎలాంటి వెసులుబాటు కల్పించబడ లేదని, క్రమబద్ధీకరణ పరిగణలోకి తీసుకోవడం జరగదని, ఇట్టి విషయాన్ని నగర వాసులు గమనించాలని మేయర్ అన్నారు. తేదీ 26.8.2020 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఎల్ ఆర్ ఎస్ ఆన్లైన్లో దరకాస్తూ చేసుకొన్న డాకుమెంట్స్ దరఖాస్తుల స్క్రుటిని ప్రక్రియ జరుగుతున్నదని,అసంపూర్తిగా దరకాస్తూ చేసుకొన్నవారు సంబంధిత ధ్రువపత్రాలు, లింక్ డాకుమెంట్స్ పూర్తి స్థాయిలో సమర్పించుటకు అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో 85 వేలకు పైగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి, క్షేత్ర స్థాయిలో పరిశీలనకు 12బృందాలను, బృందానికి ముగ్గురు చొప్పున నియమించడం జరిగిందని తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములు నష్టం కలిగించవద్దని అదేవిధంగా నీటి వనరులు, కాలువలు, చెరువుల ఆక్రమణలకు జరగకుండా చూడాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల స్క్రూటీని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అనుమానాల నివృత్తి కోసం బల్దియా ప్రధాన కార్యాలయం లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిపి రవీంద్ర రేడెకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, లీగల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎసిపి శ్రీనివాస్ రెడ్డి, ఖలీలుద్దీన్, ఇంచార్జి ఏసీపీ లు ఈర్షద్, రజిత, టి పి ఎస్ లు, తదితరులు పాల్గొన్నారు


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## కేసీఆర్ ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలతో మ్యాచ్ ఫిక్సింగ్




**మన వార్త** బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలతో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్?కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు చెల్లించాల్సిన కప్పం కట్టేసిందు. అందుకే కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ సహా కేసీఆర్ కుటుంబంపై ఉన్న అవినీతి కేసులన్నింటినీ అటకెక్కించారు. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తానన్న వాళ్లు ఇప్పుడు సైలెంట్ అయ్యారు' అని ఆయన ఆరోపించారు.కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనంపై కేసీఆర్ మాటముచ్చట కూడా పూర్తి చేసినట్లు సమాచారం ఉందన్నారు. మంచి ముహూర్తం చూసుకుని విలీనం కావడమే మిగిలిందన్నారు. సోమవారం కరీంనగర్ లోని తన నివాసంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. హిందువులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటో, వీడియో జర్నలిస్టులకు గ్రీటింగ్స్ తెలియజేశారు.ఫొటో, వీడియో జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎన్నో ఇబ్బందులు పడతారని, వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో సాగు, తాగు నీటికి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. గోదావరిఖనిలో బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ ఇంటికి వెళ్లిన సందర్భంగా కూడా సంజయ్ మాట్లాడారు. రుణమాఫీపై కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి, వాస్తవానికి పొంతన లేదని సంజయ్ విమర్శించారు. రూ. 40 వేల కోట్ల మాఫీ అని.. రూ. 17 వేల కోట్లతోనే సరిపెట్టారన్నారు. రైతు భరోసా, విద్యా భరోసా, మహాలక్ష్మి వంటి ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము ప్రశ్నిస్తున్నందుకే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ డ్రామాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ ను వీలీనం చేసుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదన్నారు.

## నేత సీతారాం ఏచూరికి అస్వస్థత ఢిల్లీ ఎయిమ్స్‌లోని ఐసీయూలో చేరిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 20 (మన వార్తా ప్రతినిధి )**
న్యూ ఢిల్లీ : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్య కారణాలతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చేరారు. సోమవారం సాయంత్రం తీవ్ర జ్వరంతో బాధపడుతూ మొదట ఢిల్లీ ఎయిమ్స్ లోని అత్యవసర విభాగంలో చేరారు. శారీరక స్థితిని పరిశీలించిన తర్వాత, వైద్యులు ఏచూరిని %×జఖ% (ఇంటెన్సివ్ కేర్ యూనిట్ కు తరలించారు. న్యుమోనియా కారణంగా అడ్మిట్: 72 ఏళ్ల సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితిపై ఢిల్లీ ఎయిమ్స్ ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అయితే, ఏచూరి న్యుమోని యాతో ఆసుపత్రిలో చేరి నట్లు సీపీఐ (%వీ%) వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఏచూరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఏచూరికి ఇటీవలే క్యాట రాక్ట్ సర్జరీ కూడా జరిగింది. ఏచూరి మాజీ ప్రధాన కార్యదర్శి హరికిషన్ సింగ్ సుర్జీత్ కూటమి నిర్మాణ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అతను 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కామన్ మినిమం ప్రోగ్రా మ్‌ను రూపొందించడంలో పి చిదంబరంతో కలిసి పని చేశారు. 2004లో యూపీఏ ఏర్పాటు సమయంలో సంకీర్ణ ఏర్పాటు ప్రయ త్నాల్లోనూ కీలక పాత్ర పోషించారు

## స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతిని ఘనంగా నిర్వహించిన
## కాంగ్రెస్ పార్టీ నాయకులు ...



**మల్కాజ్గిరి ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి అంతోని :** భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ ఆశలను నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. అల్వాల్ సర్కిల్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన హస్తం పార్టీ నేతలు. ఈ కార్యక్రమంలో మచ్చ బొల్లారం 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అల్వాల్ సర్కిల్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్. అశోక్ రెడ్డి. సీఎల్ యాదగిరి. నరేష్. లక్ష్మికాంత్ రెడ్డి సురేందర్ రెడ్డి. శ్రీశైలంయాదవ్. స్వామి. విష్ణురావు. వెంకటేష్. దేవేందర్. భవిత. నాగేశ్వరరావు. సుభాష్. తదితరులు పాల్గొన్నారు.

## హర్యానాలో నువ్వా నేనా ఢీ కొంటున్న బిజెపి, కాంగ్రెస్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 20 (మన వార్తా ప్రతినిధి )**
చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో నువ్వా? నేనా? అన్నట్టుగా పోటీ పడేందుకు కాంగ్రెస్, బిజెపిలు సన్నద్ధమవుతున్నాయి. హర్యానాలో 90 స్థానాలకు అక్టోబర్ 1న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు అక్టోబర్ 4న వెలువడనున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత హర్యానాలో కాంగ్రెస్, బిజెపి ముఖాముఖి తలపడుతున్నాయి. హర్యానా ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జెజెపి, ఇండియన్ నేషనల్ లోక్ దళ్, బిఎస్‌పి కూటమి పోటీలో ఉన్నాయి. ఢిల్లీలో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్, ఆప్ హర్యానాలో విడివిడిగా పోటీ చేయడం కీలకం. లోక్‌సభలో కాంగ్రెస్ ఖాతా తెరిచిందిఅసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని కాంగ్రెస్ చెబుతోంది. హర్యానాలో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయిన కాంగ్రెస్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో 5 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ ఓట్ల శాతం 2019లో 28.51 శాతం నుంచి 43.67 శాతానికి పెరిగింది. అంటే సీట్లతో పాటు ఓట్ల శాతాన్ని గణనీయంగా పెంచుకోవడంలో కాంగ్రెస్ విజయం సాధించింది. బిజెపి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నప్పటికీ గెలుపు అంత సులభం కాదని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ కోల్పోయిన రైతుల మద్దతు పొందేందుకు ఎన్నికల తేదీల ప్రకటనకు ముందు పలు పథకాలను ప్రకటించారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..



**-జిల్లా సిఐటియు మధ్యాహ్నా భోజన రంగం కమిటీ పిలుపు**

**-హారే రామ హారే కృష్ణ ఫౌండేషన్ ప్రతిపాదనను ఈ ప్రభుత్వంవిరమించుకోవాలి,**

**వేములవాడ, ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారికి మధ్యాహ్నా భోజన కార్మికుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాఠశాలలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్నా భోజన కార్మికుల గుడ్ల బిల్లులు, గత సంవత్సరం అక్టోబర్ మాసం నుంచి ఇప్పటివరకు మధ్యాహ్నా భోజనం వంట కార్మికులకు చెల్లింపులు యధావిధిగా చెల్లింపులు చెల్లించడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నెలకు 2000 , రూపాయలు వేతనం ఏదైతే ఉందో గత నాలుగు నెలల నుంచి విడుదల చేయకుండా మధ్యాహ్నా భోజన కార్మికులను ఈ ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతేకాకుండా మధ్యాహ్నా భోజన కార్మికులకు పొట్ట కొట్టే విధంగా, హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భోజనం అందించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది, ఆ ప్రయత్నాన్ని విరమించుకొని మధ్యాహ్నా భోజన కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా వంట తయారీ ఆలోచన ఏదైతే ఉందో ఈ ప్రభుత్వం విరమించుకోవాలి. ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మధ్యాహ్నాం భోజన కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి మాట ఇచ్చి అధికారంలోకి వచ్చింది. తీరా అధికారంలోకి వచ్చినాక మధ్యాహ్నా భోజన కార్మికులకు ఉపాధి దెబ్బతీసేఆలోచన ఏదైతే ఉందో అది చాలా దుర్మార్గ చర్యగా మధ్యాహ్నా భోజన జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇప్పటికే వారు కొన్ని సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## కొత్తగూడెంమున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి కార్యాలయంలో రాఖీ సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కార్యాలయంలో రాఖీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు నాయకుల అందరికీ రాఖీ కట్టి స్వీట్లు తినిపించడం జరిగింది. అనంతరం వారి వద్ద నుండి ఆశీర్వాదం అందుకున్న చైర్పర్సన్. ఈ సందర్భంగా చైర్పర్సన్ ని అందరు కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి గుర్తుగా రాఖీ పండుగను సాంప్రదాయ రీతిలో జరుపుకున్నామని. అన్నలకు తమ్ముళ్లకు అక్కచెల్లెళ్ళు రాఖీని కట్టి వారి ఆత్మీయతను దాటుకుంటారని గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి కౌన్సిలర్స్, నాయకులకు రాఖి కడుతూ వారి ఆశీర్వాదాన్ని అందుకుంటున్నానని నాలుగు సంవత్సరాలు అందరం ఎంతో కలిసిమెలిసి ఉన్నామని ప్రతి సంవత్సరం ఎవరెవరు ఎక్కడ ఉన్నా రాఖి పండగ రోజు ఖచ్చితంగా అందరూ కార్యాలయానికి చేరుకొని రాఖీ కట్టించుకోని నన్ను ఆశీర్వదిస్తారని వారు ఉన్నారు. ఈ నాలుగు సంవత్సరాలు కాకుండా ప్రతి సంవత్సరం ఇలాగే రాఖి పండగ జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దామోదర్ కౌన్సిలర్లు పరమేష్ యాదవ్ ప్రసాద్ బాబు విజయ్ కుమార్ వేణుగోపాల్ అనిల్ సత్యనారాయణ చారి, నాయకులు యూసుఫ్, కొండ, మునిగడప వెంకటేశ్వర్లు, బ్యాండ్ దుర్గ, కేకే శ్రీనివాస్, పీక కృష్ణ, మాచర్ల శీను, సుధాకర్, వాసు పాల్గొని ఆశీర్వదించినారు.

## భారత్ బంద్ కు అన్ని వర్గాల వారు సహకరించాలి



**గంభీరావుపేట 20 ఆగస్టు మన వార్త ప్రతినిధి**
ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నాయకులు మల్యాల రాజవీర్ పిలుపు మేరకు సిరిసిల్ల జిల్లాలో అన్ని దుకాణదారులు వ్యాపారస్తులు అందరు సహకరించాలని తెలియ చేయడం జరిగిందివర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆదేశాల మేరకు మాల మహానాడుఆఫ్ ఇండియా మరియు ఇతర సంఘాలు కలుపుకొని ఈ నెల 21వ తేదీన భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని మాల సోదరులు ఉద్యోగులు మేధావులు విద్యార్థులు నాయకులు మన హక్కుల కోసం పోరాటం చేయాలని దోసల చంద్రం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ వద్దు కలిసి ఉంటే ముద్దు అని నినాదంతో దళితులంతా ఏకమై వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద వైఖరి ఎండగట్టాలని వర్గీకరణ పేరుతో రిజర్వేషన్లు ఎత్తేయాలని కేంద్రం కుటిల రాజకీయాలు చేస్తుందని వాటిలో భాగంగానే దళితులను విభజించి పాలించాలని చూస్తుందని ఎట్టి పరిస్థితుల్లోనూ దళితులంతా ఏకతాటిపై ఉండాలని 21వ తేదీన జరిగే భారత్ బంద్ కు అన్ని వర్గాల వారు వ్యాపారాలు విద్యాసంస్థలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి మల్యాల రాజవీర్ బంద రమేష్ జిల్లా నాయకులు ఏడ బోయిన రాజు బారా ధన్ రాజ్ జేల్లా బూదయ్య మండల అధ్యక్షులు లక్కం బాబు అధికార ప్రతినిధి పిట్ల రఘు గొర్రె కిషోర్ బోగన్న రాజనర్స్ ఎగదండి రవి దోసల రామచంద్రం దోసల శంకర్ దాసరి చంద్రం జీడి రమేష్ గాదం సంకీర్తన్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్




**-వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ..**

**వేములవాడ, ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** హైదరాబాద్ గాంధీభవన్లో నిర్వహించిన దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క ,రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో కలిసి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల వేసి నివాళు లర్పించారు.

## వేములవాడ పట్టణంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**వేములవాడ ఆగస్టు 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి, తన చివరి ఊపిరి ఉన్నంతవరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆ విశ్రాంతి ధీరుడు, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, గాంధీ వారసత్వాన్ని పెంచుకొని దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన నాయకుడు స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ అని అన్నారు.. సెక్రటేట్లో రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే కేటీఆర్ విగ్రహాన్ని తొలగిస్తామనడం వారి అహంకారానికి నిదర్శనం అని వారన్నారు ఇలాంటి నీచమైన మాటలు మాట్లాడితే సహించబోమని వారన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ తెలంగాణకు ఉన్నటువంటి అనుబంధం వెలకట్టలేనిదని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్, పులి రాంబాబు గౌడ్, తూమ్ మధు, దుర్గం పరశురాం, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, ముప్పిడి శ్రీధర్, కొలకాని రాజు, వాస్తాద కృష్ణ, కొక్కుల బాలకృష్ణ, కుతాడి రాజేశం, అక్కన పెల్లి నరేష్, షాహిద్, సాబీర్, దూలం భూమేష్, తిరుపతి, ఖమ్మం గణేష్, సాయిని అంజయ్య, తదితరులు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణకు భూమి పూజ



**-కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హామీద్**

**గంభీరావుపేట ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి)**
గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో మంగళవారం రోజున కాంగ్రెస్ మండల. అధ్యక్షుడు హామీద్ అద్వార్యంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు పురస్కారించుకొని, లింగన్నపేట గ్రామ ప్రధాన కూడలిలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకై కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హామీద్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆనాడు దేశ ప్రధానిగా ఈ దేశానికి ఎన్నో సేవలను చేయడం జరిగింది అదేవిధంగా అనేక పారిశ్రామిక కంపెనీలు మరియు ఐటి డెవలప్మెంట్ ను ఏర్పాటు చేసిన ఘనత శ్రీ స్వర్గీయ రాజీవ్ గాంధీ గారికి దక్కుతుంది సాంకేతిక పరిజ్ఞానం పారిశ్రామిక విప్లవం క్షీర విప్లవం ద్వారా ఐటీ రంగాన్ని ఈ దేశ అభివృద్ధికి కృషి చేసినారు మరియు 18 సంవత్సరాల వయసుకే ఓటు హక్కును కల్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని, ఈ దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ నెహ్రూ గాంధీ నుండి ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ ఈ దేశ సేవలో వారి ప్రాణాలు అర్పించారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి , బీసీ సెల్ ప్రతినిధి పర్శ హనుమాండ్లు, మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి, సోషల్ మీడియా గౌరీ శంకర్, రాధాకృష్ణ పంతులు, దేవాలయ చైర్మన్ పాపారావు, భూషవేని ఎల్లయ్య, సుద్దాల భూమయ్య, విఠల్ గౌడ్, లక్కీ మైపాల్, సత్యనారాయణ, పిట్ల వెంకటి, జంగం రాజు, నాంపల్లి, ప్రభాకర్, దేశెట్టి శేఖర్ ఆవునూరి శంకర్, దారాసింగ్ ,హనుమ నాయక్, చంద్రం, వెంకటేష్ ప్రవీణ్ ,నరేష్ ,లక్ష్మణ్ ,శంకర్, బాబు, తాజోద్దీన్, అజా, ఆరీఫ్, ఇర్ఫాన్, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర

# మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద..



**వేములవాడ, ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం కమిషన్ చైర్ పర్సన్ దంపతులకు ఆలయ అర్చకులు మరియు ఈఓ కె .వినోద్ రెడ్డి పూర్ణకుంభ స్వాగతం పలికారు,స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేశారు.ఆలయ ఈఓ కే .వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందించారు. వీరి వెంట ఆలయపర్యవేక్షకులు బి .తిరుపతిరావు ఉన్నారు.

# సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ



**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: గోపగోని బసవయ్య గౌడ్**

**శంకరపట్నం,ఆగస్టు 20 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

భారతదేశంలో సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ అని శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ అన్నారు.మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బసవయ్య గౌడ్ మాట్లాడుతూ.. నాటి ప్రధాన మంత్రిగా ఈ దేశంలోకి టెక్నాలజీని తీసుకోవచ్చి ఈ దేశం సాంకేతికంగా ప్రపంచంతో పోటీపడేటట్లు చేసిన గొప్ప వ్యక్తి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని తెలిపారు.దేశంలో మతసామరస్యం కోసం సద్భావన యాత్ర మొదలు పెట్టారని గుర్తు చేశారు. కంప్యూటర్ రంగంలో భారత దేశం ముందు ఉండాలని ఆలోచనతో పెద్ద ఎత్తున కంప్యూటర్ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారని,దీంతో నేడు ప్రపంచవ్యాప్తంగా భారతీయులు కంప్యూటర్ రంగంలో ప్రాధాన్యత పోషిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

### బీఎస్పీవేములవాడ నియోజకవర్గ అధ్యక్షునికి

# రాఖీ కట్టిన వారి సోదరి..



**రుద్రంగి ఆగస్టు 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రుద్రంగి అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకైనా రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బీఎస్పీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసి కంటి అరుణ్ కు కు వారి స్వగృహంలో తన సోదరీమణులు అఖిల, సంధ్య నిర్మలలు రాఖీ కట్టి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా గసి కంటి అరుణ్ మాట్లాడుతూ.అన్న చెల్లెళ్ళ అనుబంధం,ఆత్మీయ అనురాగలకు మారు పేరు రాఖీ పౌర్ణమి పండుగ అని అన్నారు.. వేములవాడ నియోజకవర్గ సోదర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**కోనరావుపేట, ఆగస్టు 20, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

తరగతి గదుల్లో నిత్యం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని పాఠ్యాంశాలు చదివించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కోనరావుపేట మండలం మర్తనపేట ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా తరగతి గదిలోకి వెళ్లి పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆఫీస్ కార్యాలయంలో హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి, ఎందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారని, 25 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ రోజు హెచ్ఎం సెలవులో ఉన్నారని, 13 మంది విద్యార్థులు స్కూల్ కు వచ్చారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయుడు తీసుకెళ్లారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తయారు చేసే గదిని పరిశీలించి, నిర్వాహకురాలితో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. గదిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు ప్రతి సబ్జెక్టు పై అవగాహన వచ్చేలా బోధించాలని, ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చదవడం, రాయడం, మ్యాథ్స్, ఇంగ్లీష్ అంశాల్లో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఇక్కడ పాఠశాల ఉపాధ్యాయుడు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న ఫౌండేషన్ అధ్యక్షులు...



**జమ్మికుంట, ఆగస్టు 20( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తున్న గంద్రపల్లె సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్ తన స్వగ్రామంలో గంద్ర సుశీల ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలిసిన ప్రభాకర్ తనవంతుగా 25 కిలోల బియ్యం, 2000 రూపాయల నగదును మృతురాలి భర్త రాజేశ్వరరావువు అందించి మరోసారి మానవత్వన్ని చాటుకున్నారు. ఈ సందర్భం గా విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామంలో జరిగే ప్రతీ కార్యక్రమంలో తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ ను అభినందించారు.తనకు తోచినత సహాయం చేస్తూ గ్రామ ప్రజలకు అండగా నిలుస్తున్నానని తెలిపారు. గ్రాణంలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చినా గంద్రపల్లె సేవ ఫౌండేషన్ ముందుంటదని చెప్పారూ

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 20( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఆపద ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాదిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా ఉంటుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులతో సంబంధం లేకుండా ఎక్కడైనా సరే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తే బాగుంటుందన్నారు. అలాగే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని ఆసుపత్రిలో కేటాయించాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎల్లప్పుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యే దంపతులు శాలిని కౌశిక్ రెడ్డిలు లు స్వయంగా గడపగడపకు తిరుగుతూ 59 చెక్కులు 14,1000 పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముత్యంరాజు, తాళ్లపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి నరసింహారెడ్డి లావణ్య, మొలుగు పూర్ణచందర్, రమాదేవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..




**-ఉచిత వైద్య శిబిరం.**

**జమ్మికుంట, ఆగస్టు 20( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని తనుగుల గ్రామములో డాక్టర్ కార్తీక్ , సైదాబాద్ గ్రామములో డాక్టర్ చందన మరియు మోత్కులగూడెం లోని 11వ వార్డ్ లో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య శిబిరములు నిర్వహించారు. తనుగుల గ్రామములో 72 మంది గ్రామస్తులకి, సైదాబాద్ గ్రామములో 109 మంది కి మరియు మోత్కులగూడెంలోని 11 వ వార్డ్ లోని 69 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు .అదేవిధంగా తనుగుల గ్రామములో 6 గురు జ్వర పీడితులను, సైదాబాద్ గ్రామములో 8 మంది జ్వర పీడితులను మరియు మోత్కులగూడెంలోని 11వ వార్డులో 4 గురు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించారు. ఈ వైద్య శిబిరములలో వచ్చిన గ్రామస్తులకి సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వచ్చే డెంగీ, చికెన్ గున్య, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి క్లుప్తంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. నీటీ నిల్వలు లేకుండా చూసి, దోమలు ఎదగకుండా చూడాల్సిన భాద్యత ప్రతిఒక్కరిది అన్నారు. కాచి చాలార్చి,వాడబోసిన మంచి నీటీ ఈ సీజన్ లో తప్పకుండా ప్రతి ఒక్కరు త్రాగాలని సూచించారు. ఈ వైదశిబిరములలో డాక్టర్ కార్తీక్, డాక్టర్ చందన, డాక్టర్ సంధ్యారాణి, హెల్తఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ రత్నకుమారి, ఏ ఎన్ ఎం లు మణెమ్మ, సరళ, హైమావతి, కార్యదర్శి శ్రీకాంత్, ఆశా కార్యకర్తలు సంపూర్ణ, దీపిక, పుష్పలత గ్రామస్తులు పాల్గొన్నారు

# అక్వా హబ్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృది...



**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు300 ఎకరాల భూమి.**

**-450 చెరువులలో చేపల పెంపకం కు చర్యలు.**


**-మంచి మార్కెటింగ్ ద్వారా మత్స్యకారుల మెరుగైన ఆదాయం.**

**-వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడెక్ట్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్.**

**సిరిసిల్ల, ఆగస్టు -20 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడెక్ట్ క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లాను అక్వా హబ్ గా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడెక్ట్ పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ పీ.ఎం.ఎఫ్.ఎం.ఈ. లో భాగంగా ప్రతి జిల్లా నుంచి అక్కడి పరిస్థితులు, మార్కెటింగ్ అవకాశాలు, పర్యావరణం, కామన్ సర్వీసెస్ వినియోగం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ఒక ప్రోజెక్ట్ ఎంపిక చేసి దాని ఎగుమతికి , మెరుగైన మార్కెట్ కల్పనకు వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడెక్ట్ క్రింద కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన సిరిసిల్ల జిల్లాలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడెక్ట్ క్రింద చేపల ఎగుమతి చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న 300 ఎకరాల భూమి, అదేవిధంగా 450 చెరువులలో చేపల ఉత్పత్తి చేసి వాటికి మంచి మార్కెట్ డిమాండ్ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడెక్ట్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని మత్స్యకారులకు మార్కెటింగ్ అవకాశాలు పెరిగి వారి ఆదాయం మెరుగవుతుందని, మన సిరిసిల్ల జిల్లా చేపలు ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగుమతి చేయడం ద్వారా మంచి డిమాండ్ కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి జిఎం ఇండస్ట్రీస్ భారతి అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, ఎల్డీఎం మల్లికార్జున్ జిల్లా మత్స్య శాఖ అధికారి వరదా రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ రామచంద్రం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు యశస్వి మల్క



**హనుమకొండ ఆగస్టు 20(మనవార్తప్రతినిధికోడెపాక (శ్రీకాంత్):** ఈరోజు హైదరాబాద్ నాచారంలో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు యశస్వి మల్క కలిసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ %జజురి% తెలంగాణ హ్యాండ్ బాల్ జనరల్ సెక్రెటరీ శ్యామల పవన్ కుమార్ , సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు, జై జవాన్ జై కిసాన్ స్పోర్ట్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఇట్యాల శ్రీనివాస్, జన్ను విజయ్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..

### అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ తరపున అంత్యక్రియల అనంతరం

## వారి కుటుంబ సభ్యులుకు ఉచితంగా భోజనం



**వేములవాడ ఆగస్టు 20 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఈ రోజు వేములవాడ పట్టణం సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ మరణించారని ట్రస్ట్ నెంబర్ కు మర్రిపెల్లి రాజు అనే వ్యక్తి ఫోన్ చేసి విషయం వివరించగా అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం అందించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వహకులు తోట లహరి అన్నారు, అనంతరం ఆమె మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ఎవరైన మరణిస్తే ఏ సమయంలోనైనా వారి బంధువులు మిత్రులు ఎవరైనా ట్రస్ట్ నెంబర్ 8919376459కు ఫోన్ చేసి విషయం వివరిస్తే అంత్యక్రియల అనంతరం సకాలంలో వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా భోజనం అందించడం జరుగుతుందని తోట లహరి అన్నారు,

## సీతంపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**హసన్ పర్తి ఆగస్టు20(మనవార్తప్రతినిధి కోడెపాక (శ్రీకాంత్):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జాడి రాజీవ్ గాంధీ,పాక్స్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీవ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేలపల్లి తిరుపతి, మహిళా అధ్యక్షురాలు జోరుక పూల,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామంచ దయాకర్,మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి,కాంగ్రెస్ నాయకులు చిర్ర విజయ్ కుమార్, గిన్నారపు సుగుణ,కనపర్తి కిరణ్, మేడిపల్లి మదన్, నేదునూరి సునీల్, భాష భోయిన కుమార్ స్వామి, చిర్ర తిరుపతి, గుంపుల రణధీరరెడ్డి, పుల్ల రవి, బండ చంటి రెడ్డి, బల్సుకురి శ్రీనివాస్, వీసం సురేందర్ రెడ్డి, రామరాజు,వెంకట్ స్వామి,గుంపుల జపాల్, జంపాల యుగంధర్,జుర్రు రాజు, బొక్క సుమన్, బొక్క హరిబాబు,భగత్, తండ రాజు, సంతోష్, మొగిలి, శ్రీనివాస్,కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు....




**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ ఆగస్టు20(మనవార్తప్రతినిధి కోడెపాక (శ్రీకాంత్):** కాజీపేట దర్గా ఉరుసు ఉత్సవాలు ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 3 వరకు నిర్వహిస్తున్నట్లు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాజీపేట దర్గా ఉరుసు ఉత్సవాలపై వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ నగర కమిషనర్ అశ్విని తానాజీవాకడే, కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్సవాలను చాలా సీరియస్ గా తీసుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమయాన్ని కేటాయించి నిర్వహించాలని అన్నారు. అందరూ ఒక టీం గా ఏర్పడి ఎలాంటి పొరపాట్లు జరగకుండా పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం భక్తుల సంఖ్య పెరుగుతుందని ఈ దర్గాకి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని అన్నారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాల విజయవంతానికి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## నవ వధువు వివాహానికి బియ్యం అందజేసిన కౌన్సిలర్



**గజ్వేల్ ఆగస్టు 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞపూర్ 3 వ వార్డ్ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య సౌజన్యంతో మంగళవారం లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూదరి రామచంద్రం కుమార్తె వివాహానికి బియ్యం అందజేశారు ఈ సందర్భంగా లక్ష్మి ఫౌండేషన్ అధినేత మర్కంటి కనకయ్య మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటామని అందులో భాగంగా నవవధువు వివాహానికి నా వంతుగా ఒక క్వింటాల్ బియ్యం అందజేయడం జరిగిందని లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని సంపాదించిన దాంట్లో కొంత సేవ చేస్తే తృప్తి కలుగుతుందని మా అమ్మ జ్ఞాపకార్థం లక్ష్మీ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## సింగరేణి వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులందరికీ పని కల్పించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 20 (మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ పరిధిలో గత అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులు అందరిని పనిలోకి తీసుకోవాలని,కొత్తగా వచ్చిన టెండర్లో కొన్ని సాంకేతిక కారణాలను చూపెట్టి కొద్ది మందిని మాత్రమే పనికి తీసుకోవడం సరికాదని,ఈ సమస్యను సివిల్ అధికారులు తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియస కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.మంగళవారం నాడు కార్పొరేట్ లో వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో వాటర్ సప్లై అనేది అత్యంత అత్యవసర విభాగమని ఈ పనిలో ఎటువంటి జాప్యం జరిగినను సింగరేణి కార్మికులందరికీ మంచినీటి కొరత ఏర్పడుతుందని తీవ్ర సమస్యలకు కారణం అవుతుందని హెచ్చరించారు.సుమారు 20 సంవత్సరాలు పైగా నుండి ఈ విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని ప్రస్తుత టెండర్ లో సివిల్ అధికారులు కొన్ని సాంకేతిక కారణాలను చూపించి కొంతమందిని మాత్రమే పనికి తీసుకొని మిగిలిన వారందరినీ పక్కన పెట్టడం సరికాదని, తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరినీ పనిలోకి తీసుకోవాలని, యాజమాన్యం అంతర్గత సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలని సూచించారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...




**సిరిసిల్ల, ఆగస్టు 20, (మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, చేపట్టాల్సిన చర్యలపై ఆయా శాఖల ఉన్నతాధికారులు, అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి మొత్తం కలిపి 42,941 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ చేసే అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ యాప్ డౌన్ లోడ్ చేసే విధానం, వివరాల నమోదుపై వివరించారు. దరఖాస్తుల స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.హౌదరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించిహౌ యాప్ లో నమోదు చేయాలని సూచించారు.సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీలలోహౌ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా,చెరువులు ,హెరిటేజ్హౌ బిల్డింగ్ , డిఫెన్స్ ల్యాండ్హౌ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులహౌ ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు.హౌప్రభుత్వ భూముల విషయమై అందరి వద్ద సమాచారం ఉండాలని స్పష్టం చేశారు. నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. కలెక్టరేట్, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్క్ లు, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ డీటీసీపీఓ అన్సారీ,డీపీఓ వీర బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్టా పల్టా మాట్లాడడం మానుకో బండి సంజయ్...



**కరీంనగర్ ఆగస్టు 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
సంచలనాల కోసం, మీడియాలో హెడ్ లైన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పై పొంతన లేని వ్యాఖ్యలు చేయడం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి అలవాటుగా మారిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ పై చేసిన విమర్శలను ఖండిస్తూ మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అవినీతి కేసుల్లో మాజీ మంత్రి కేటీఆర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అరెస్టు చేస్తారని ఇటీవలే బండి సంజయ్ పేర్కొన్నారని తెలిపారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పై 100% నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వారం తిరక్క ముందే మళ్లీ ఉల్టా పల్టా, అర్థం పర్థం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతూ అనవసరంగా కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒకసారి మాజీ మంత్రి కేటీఆర్ ను అవినీతి కేసుల్లో సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా అరెస్టు చేస్తారు నమ్మకం ఉందని బండి సంజయ్ మెచ్చుకున్నారని చెప్పారు.మరోసారి కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపణలు చేయడం ఎంతవరకు కరెక్టో ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకోవాల్సిన కర్మ కాంగ్రెస్ కు లేదని, కాంగ్రెస్ పార్టీ ఒక పెద్ద మహాసముద్రం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ గురించి చిల్లర మల్లరగా మాట్లాడడం బండి సంజయ్ మానుకోవాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యమంత్రిని కాంగ్రెస్ ను ఒకసారి మెచ్చుకోవడం మరోసారి తిట్టడం బండి సంజయ్ కి నిత్యం అలవాటుగా మారిందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ ఉంటుందని, వారికి జ్ఞాపకం ఉండదని, ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు గుర్తుంచుకోరని బండి సంజయ్ భావిస్తుంటారని తెలిపారు.


## అల్వాల్ లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు...



**మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 20 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లోని భారీ అక్రమ షెడ్ల అదనపు అంతస్తుల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.అధికారుల పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. అనుమతులకు విరుద్ధంగా ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు వీటికి తోడు పెంట్ హౌస్ లు అనుమతులు లేకున్నా నిర్మిస్తున్నారు. కొన్ని కాలనీ లలో ఖాళీ స్థలాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. భవిష్యత్తు అవసరాలకు పార్కింగ్ కోసం స్థలం కొంతమేర వదలాల్సి ఉండగా సెట్ బ్యాక్ ఎక్కడ కనిపించడం లేదు. కొత్త భవనాలు నిర్మిస్తే మాస్టర్ ప్లాన్ ప్రకారం కొంతమేర రోడ్డు వైపు స్థలాన్ని వదలాల్సి ఉంటుంది.అనుమతి తీసుకున్న భవనాలకు అనుమతి పత్రంలోని సెట్ బ్యాక్ ఎంత వదలాలి అని విషయం స్పష్టంగా ఉంటుంది. పట్టణ ప్రణాళిక అధికారులు నిర్మాణాలు పూర్తయ్యే వరకు పట్టించకపోవడంతో ఆయా ప్రాంతా వాసులకు రోడ్లు మరింత ఇరుకుగా మారుతున్నాయి.అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ప్రజా ప్రతినిధులు మౌనం వహించేది కేవలం ముడుపుల కోసం మేనా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు.ఇంత భారీ మొత్తంలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారంటే. ఎంత పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టచపరో అర్థం చేసుకోవచ్చని స్థానికులు అంటున్నారు.ముడుపులు కోసం పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాయకుండా అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్య తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## తాళం వేసిన ఇంట్లో చోరీ..



**జమ్మికుంట, ఆగస్టు 20( మన వార్త ప్రతినిధి):**
తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగినట్టు పట్టణ సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ రోడ్డు బుడ్డగిర్ని ఎదురుగా గత ఎనిమిది సంవత్సరాలుగా బజ్జీల బండి నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న గుడివాడ సుధాకర్ అనే వ్యక్తి ఇంట్లో సోమవారం రాత్రి దొంగతనం జరిగిందని, ఇంట్లో ఉన్న మూడు వేల రూపాయల నగదు ఒక శాంసంగ్ సెల్ఫోన్ పోయిందని గుడివాడ సుధాకర్ బావమరిది మునిగాల అనిల్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గుడివాడ సుధాకర్ తల్లీ ఇటీవల మృతి చెందగా ఆమె అస్థికలను కాశీలో కలపడానికి కుటుంబ సభ్యులతో వెళ్లినట్లు ఫిర్యాదు చేసిన వ్యక్తి తెలిపగా. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు పట్టణ ఇన్స్పెక్టర్ వరగంటి రవి తెలిపారు.

## వరద నీటి కాలువ కబ్జా?



**-కాలువపై అపార్ట్మెంట్ నిర్మాణం?**
**-ఇటీవల కురిసిన వర్షాలకు అపార్ట్మెంట్లలోకి వస్తున్న వరద నీరు.**
**-అదే నిర్మాణం కారణమంటూ స్థానికులు.**

**అమీన్పూర్ ఆగస్ట్ 20 ( మన వార్త ప్రతినిధి):**
దిగువకు వెళ్లవలసిన వరద నీటి కాలువను కబ్జా చేసి దానిపై నిర్మాణం చేయడం వల్లనే పక్కనున్న అపార్ట్మెంట్లలోకి రోడ్లపైకి నీళ్లు వస్తున్నాయని ఈ నిర్మాణం చేపట్టకముందే వరద నీటి కాలువ కబ్జా కాకుండా చేసి ఉంటే ఇలాంటి పరిణామాలు జరగకపోయేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి వరద నీటి కాలువ పునరుద్ధరించాలని,కాలువను కబ్జా చేసిన అక్రమ నిర్మాణదారుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికుల నుండి వినిపిస్తున్న డిమాండ్.